ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాలకు డాక్టర్లు : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: పేదలకు ,వారున్న చోటికి వైద్యులు వెళ్లి వైద్యసహాయం,మందులు సరఫరా చేయడం పట్ల ప్రజలలో వైద్యుల పట్ల మరింత అభిమానం పెరగడంతో పాటు నమ్మకం, ధైర్యం కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. రాష్ట్రంలో చిత్తూరు జిల్లా ఫ్యామిలీ డాక్టర్ ఒక మాసం పూర్తి చేసు కున్న సందర్భంగా జిల్లా మూడవ స్థానంలో నిలి చింది. వీకోట మండలంలోని ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు 100శా తంపైగా గ్రామాలను సందర్శించడంతోపాటు పలువురుకిసహాయంచేయడంజరిగింది. పుంగనూరు నియో జకవర్గంలోని కల్లూరు ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాలుగో స్థానం లభిం చింది. మొదటి స్థానం రాజేష్ నాయక్ ఓగు, రెండవ స్థానం సోమశేఖర్ విజయపురం, మూడవ స్థానం నారాయణస్వామి గంగవరం, నాలుగవ స్థానంజానకికల్లూరు, ఐదవ స్థానం నందిని ఓబు లను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ వారికి సన్మానం చేశారు.

ప్రజాభివృద్ధికే మా ముందడుగు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజాభివృద్ధికే మా ముందడుగు అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిదిలో సోమవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. నగరాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు అవసరమైన పనులను నెరవేర్చడం జరుగుతున్నదన్నారు. మేయర్ శిరీష మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సూచనలతో తమ నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, అధికారులు సమన్వయ కృషితో ప్రజాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కమిషన్ అనుపమ అంజలి మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ 14వార్డులోని కేశవాయనగుంటలో 90 లక్షలతో నిర్మించిన పెద్ద కాలువని, రాఘవేంద్రనగర్లో 10 లక్షలతో పూర్తి చేసిన సిసి రోడ్డును ప్రారంభించడం జరిగిందన్నారు. అదే 14వ డివిజన్లో 83 లక్షలతో నిర్మించబోవు పెద్ద కాలువ నిర్మాణానికి కూడా భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఇక 6వ డివిజన్ కార్పొరేటర్ జానకి వార్డులో 24 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కౌన్సిల్ స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు కోటూరు ఆంజినేయులు, రామస్వామి వెంకటేశ్వర్లు, అమర నాథ్ రెడ్డి, ఆధం రాధాకృష్ణా రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రారెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈలు మహేష్, సంజీవ్ కుమార్, వైసిపి నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్ రెడ్డి, జ్యోతి ప్రకాష్, తలారి రాజేంద్ర, గీత, బాలిశెట్టి కిశోర్, శ్యామల, టిటిడి రిటైర్డ్ డిప్యూటీ ఈఓ రెడ్డివారి ప్రభాకర రెడ్డి, సంకల్ప రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణాలకు రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధం

రిజర్వేషన్ సాక్ష్యం రద్దు చేయాలి : కలెక్టర్ కు బీసీ సంఘ నేతలు వినతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: అగ్రవర్ణాలలోని పేదల పేరిట 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్ర నిర్ణయాన్ని సుప్రీంకోర్టు న్యాయస్థానం సమర్థిస్తూ తీర్పునివ్వడం రాజ్యాంగ విరుద్ధమని, దీనిని వెంటనే రద్దు చేయాలని ఏపీ బీసీ సంఘం తిరుపతి జిల్లా నాగరాజు గౌడ్ డిమాండ్ చేశారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు సోమవారం బీసీసంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కలెక్టరేట్ ను ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా నిరసన వ్యక్తం చేసిన బీసీ సంఘ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ మీడి యాతో మాట్లాడుతూ సామాజికంగా,రాజకీయంగా,విద్య ఉద్యోగ పర ంగా అగ్ర భాగాన్ని ఆక్రమించిన అగ్రవర్ణాలలోని పేదలకు కేంద్ర ప్రభుత్వం 10% రిజర్వేషన్ కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయ డమని అన్నారు. ఇది బడుగు బలహీనవర్గాలకుతీరనిఅన్యాయంఅన్నారు. కేంద్ర నిర్ణయాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఐదుగురుసభ్యుల ధర్మాసనం తీర్పునివ్వడం బాధాకరమ న్నారు. ఆర్థిక వెసులుబాటు ప్రతి పాదన రిజర్వేషన్ కల్పించరాదని, సామాజిక వెసులుబాటు ఆధారంగా రిజర్వేషన్ కల్పించాలన్నారు.

దేశ జనాభాలో కేవలం 20 శాతం అగ్రవర్ణాలలో 10 కోట్ల మంది మాత్రమే ఆర్థికంగా వెసులుబాటతో ఉన్నారని వారికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నా యన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు గడిచినప్పటికీ నేటికీ చెట్ల కింద,రోడ్ల వెంబడి మురికి కొంపలలో నివాసముంటూ కటిక పేదరికం అనుభవిస్తున్న అభాగ్యులకు అందవలసిన రిజర్వేషన్ ఫలాలు వారికి కాకుండా ఆర్థిక సామాజిక అభ్యుదయంలో ఉన్నవారికి ఉన్నవారికి అప్పగించడంరాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమన్నారు. నాడు మండల కమిషన్ నివేదికలో భాగమైన ఓబీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని సంకల్పించిన నాటిప్రధానిబివిసింగ్ ప్రభుత్వానికివ్యతిరేకంగామారణహోమంసృష్టించిఓ బీసీలకు రిజర్వేషన్ అందకుండా చేసిననాటిరాజకీయపార్టీలునేడుమెదపకపోవడంశోచనీయమన్నారు. రెండు నాలుకల ధోరణి కొనసాగిస్తున్న కేంద్ర పాలిత పక్షపాతీలు సమాధానం చెప్పాలని, బిసి సామాజిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఆర్థిక అంశాలకు మూడు పెడుతూ కేంద్ర రూపొందించిన చట్టం రాజ్యాంగం లోని మౌలిక సదుపాయాలను సూత్రాలును ఉల్లంఘించే విధంగా ఉందని రాజ్యాంగానికి విరుద్ధంగా ఉం దని తెలిపారు. ధర్మాసనం వచ్చిన తీర్పును ప్రధాన సుప్రీంకోర్టు న్యాయమూర్తి పూర్తిస్థాయి ధర్మసనంతో పునర్ విచారణ చేసి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలని కోరారు. దీనిపై బీసీ సంక్షేమంతో తరపున సుప్రీం కోర్టులో కూడా చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి కలసి వినతిపత్రం సమర్పించారు.

నేడు శ్రీవరసిద్ధివినాయకస్వామి ఆలయంలో మాసశివరాత్రిప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కార్తీక మాస మాసశివరాత్రిని పురస్కరించుకొని నేటి మంగళవారం నాడు శ్రీకాళహస్తి శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం పద్మశాలి పేట నందు వెలసియున్న పురాతనమైనటువంటి ధ్వజస్తంభ సహిత శ్రీ వరసిద్ధి వినాయక దేవాలమునందు శ్రీ తంగిరాల లక్ష్మీ నారాయణ స్వామి, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. విశ్వకళ్యాణం కోసం ఈశ్వరునికి చెరకురసంతో, పండ్ల రసాలతో, పంచామృతాలతో కుబేర పాశుపాత అభిషేకం, పండ్ల రసములు గరిక తో గణపతికి విశేష అభిషేకం, పూజలు, సుబ్రహ్మణ్య స్వామి వారికి సుగంధ పరిమళ ద్రవ్యాలతో భస్మాభిషేకము, అయ్యప్పస్వామి వారికి సుగంధ పరిమళ గంధంతో అభి షేకం, నవగ్రహ దేవతలకు వివిధ రకాల పండ్ల రసాలు నవ ధాన్యాలతో విశేష అభిషేకాలు పార్వతి పరమేశ్వరులకు అన్నాభిషేకం నాగశిల ప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి, రుద్ర, సుదర్శన, మన్యు, సర్ప సూక్త నవగ్రహ తదితర శాంతి హోమములు జరుగనున్నట్లు ఆలయ నిర్వాహకులు తంగిరాల లక్ష్మీ నారాయణ శర్మ, తంగిరాల సాయి శ్రీ హర్ష శర్మ తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు అన్న సంతర్పణ, రాత్రికి సహస్ర దీపాలంకరణ సేవ, ఊంజల సేవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రత్యేక అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త హిందూధర్మం టీ.వి ప్రవచకులు గొలగమూడి వెంకయ్య స్వామి ఆశ్రమ కమిటీ మెంబర్ శ్రీ సాయి శ్రీనివాస్ గురూజీ విచ్చేస్తున్నట్లు చెప్పారు. భక్తులందరూ పాల్గొని ఈశ్వరానుగ్రహం పొందవలసినదిగా ఆలయ నిర్వహకులు కోరారు.

ది బెస్ట్ డాక్టర్‌గా చిట్టేటి ఇందిరాకు సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణమునకు చెందిన డాక్టర్ చిట్టేటి ఇందిరా ది బెస్ట్ డాక్టర్గా సన్మానం అందుకున్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ బెస్ట్ సర్వీస్ గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలోని పిహెచ్సిలో డాక్టర్గా పనిచేస్తున్నటువంటి శ్రీకాళహస్తి పట్టణమునకు చెందినటువంటి చంద్రశేఖర్ ముదిరాజ్ అలియాస్ (చిన్న) కుమార్తె డాక్టర్ చిట్టేటి ఇందిరాకి ది బెస్ట్ డాక్టర్గా గుంటూరు జిల్లా కలెక్టర్ అయినటువంటి వేణుగోపాల్ రెడ్డిచే సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి. రజినీకుమారి, డిఎం అండ్ హెచ్ ఓ సుమయ ఖాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్



విశాలాంధ్ర- వెంకటగిరి: 8వ సచివాలయం సుదర్శన్ నగర్ నందు స్పందన కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ అరి శంకరయ్య పాల్గొన్నారు. మాజీమంత్రివర్యులు వెంకటగిరి శాసన సభ్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి ఆదేశాలు మేరకు తేది:- 28/11/2022 అనగా మధ్యాహ్నం 3:00 గంటలకి గడపగడప ప్రోగ్రాము జరగవాల్సిందిగా ఆదేశించారు. ఈ ప్రోగ్రాంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులు, సచివాలయం సిబ్బంది, అర్. పి లు, పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము. ఈ రోజున స్పందనలో పాల్గొన నాయకులు కొండూరు రత్నంరాజు, శ్రీరాము రవణమ్మ, సచివాలయం సిబ్బంది.

పెద్దశేష వాహనంపై శ్రీ వైకుంఠ నారాయణుడి అలంకారంలో సిరులతల్లి

విశాలాంధ్ర - తిరుచానూరు : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన సోమవారం ఉదయం ఏడు తలలు గల పెద్దశేషవాహనంపై శ్రీ వైకుంఠ నారాయణుడి అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో రెండవ వాహనం పెద్దశేషుడు. లక్ష్మీ సహితుడైన శ్రీవారికి దాసుడిగా, సఖుడిగా, శయ్యగా, సింహాసనంగా, ఛత్రంగా సమయోచితంగా సేవలందిస్తాడు. అభయ వరదహస్తయైన శ్రీవారి పట్టమహిషి అలిమేలు మంగకు వాహనమై తన విశేష జ్ఞానబలాలకు తోడైన దాస్యభక్తిని తెలియజేస్తున్నాడు. సర్పరాజైన శేషుని వాహన సేవను తిలకించిన వారికి యోగశక్తి కలుగుతుంది. రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారు హంస వాహనంపై భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహనసేవల్లో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, జెఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఏఈఓ శ్రీ ప్రభాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరింటెంట్ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ దాము, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ప్రభుత్వ వైన్ షాపును తొలగించాలి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని ఇందిరానగర్ దగ్గర ఇబ్బంది కరంగా ఉన్న ప్రభుత్వ వైన్ షాపు విశ్వవిద్యాలయాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, దగ్గరగా ఉన్న ఈ మద్యం షాపును అక్కడి నుంచి తొలగించాలని ఈ మద్య షాపు వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం వేళ ఆమద్యం షాపు నందు మద్యం సేవించి ఆసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు. వెంటనే మద్యం షాప్ ని ఎత్తివేయాలని కలెక్టర్‌కి. ఎక్సైంజర్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి.జయలక్ష్మి గారు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.చెంచమ్మ .నదియా నగర అధ్యక్ష కార్యదర్శులు , రత్నమ్మ .మంజుల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ప్రసూతి ఆస్పత్రిఘటనకు బాధ్యులైన వారిపై చర్యలుతీసుకోండి: చక్రాల ఉష

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతి ప్రసూతి ఆస్పత్రి ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష డిమాండు చేశారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతిలోని ప్రసూతి ఆస్పత్రికి ఆదివారం సాయంత్రం ఓ మహిళ కాన్పు కోసం వస్తే సహాయకులు లేరనే సాకుతో బయటకు పంపడం ఎంతవరకు న్యాయమన్నారు. మానవత్వం మరచి ఆస్పత్రి సిబ్బంది బయటకు పంపడంతో మహిళ ఆస్పత్రి ఆవరణలోనే ఆరుబయట ప్రసవించిందన్నారు. ఆమె ప్రసవవేదన చూడలేక చుట్టు పక్కల ఉన్న మహిళలు సాయం చేశారన్నారు. కనీసం ఈ పాటి మానవత్వం కూడా ఆస్పత్రిలో పని చేసే ఉద్యోగులకు లేక పోవడం బాధాకరమన్నారు. మహిళ ఆరబయట ప్రసవించి... అపస్మారక స్థితికి చేరుకున్న తరువాత విమర్శలు వస్తాయనే భయంతో ఆస్పత్రి సిబ్బంది స్పందించారన్నారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని చక్రాల ఉష డిమాండు చేశారు. అదృష్టం కొద్దీ అక్కడ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. ఒకవేళ ప్రాణనష్టం జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించాలని ఆమె ప్రశ్నించారు. ఇదే కాకుండా ప్రసవం కోసం వచ్చిన మహిళల పట్ల కొంతమంది ఆస్పత్రి సిబ్బంది అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని చక్రాల ఉష ఆరోపించారు. డెలివరీ అయిన పిల్లల్ని చూపించడానికి డబ్బులు తీసుకుంటున్నారన్నారు. డెలివరీ సమయంలో కొన్ని అజాగ్రత్తల వలన పిల్లలు చనిపోతున్నారని ఆమె చెప్పారు. వీటన్నింటిపై దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చక్రాల ఉష విజ్ఞప్తి చేశారు. లేదంటే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు.

శ్రీ సిద్దేశ్వర స్వామి సేవలో రేణిగుంట డిఎస్పీ

విశాలాంధ్ర - ఏర్పేడు: ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో వెలసిన ద్రాక్షాయని పార్వతి దేవి సమేత సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం కార్తిక మాసం సందర్భంగా రేణిగుంట డిఎస్పి రామచంద్ర తన సిబ్బందితో కలిసి సందర్శించారు.. ఈ సందర్భంగా సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గంగలపూడి శ్రీగిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు ఘన స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.. ఆలయ ప్రధాన అర్చకులు సాయి శర్మ డిఎస్పి రామచంద్ర తోపాటు పోలీస్ అధికారులకు స్వామి అమ్మవార్ల ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు.. డి.ఎస్.పి తో పాటు ఎస్ఐ రఫీ, ఏఎస్ఐ హబీబ్ చిందేపల్లి గ్రామస్తులు సుమన్ రెడ్డి ఈశ్వరయ్య ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకులను గౌరవిద్దాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రయాణీకులను గౌరవిద్దామని శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజరు రాజవర్ధన్ రెడ్డి అన్నారు. ఆర్టీసీలో 'ప్రయాణీకుల సంతోషకర వారోత్సవాలు' పురస్కరించుకుని శ్రీకాళహస్తి డిపోలో ఉద్యోగులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ వారోత్సవాలు ఈ నెల 27వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారిని సిబ్బంది గౌరవించాలని కోరారు. వారికి నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.

విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

- ప్రధానోపాధ్యాయురాలు షకీనమ్మ

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి పెంపొం దించుకోవాలని శ్రీవెం కటేశ్వర విశ్వవిద్యాలయం క్యాంపస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షకీనమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు పాఠశాలలో సోమవారం సర్ సి.వి.రామన్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం నివాళులు అర్పించారు. అనంతరం షకీనమ్మ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార, వైజ్ఞానిక రంగంలో మన దేశానికి తొలి నోబెల్ బహుమతి అందించిన గొప్ప శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వి. రాజు, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలి : ఎంఇఓ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : అటవీ ప్రాంతాలకు అతి సమీపంగా ఉన్న గిరిజన కాలనీ ప్రాంతాల వాసులు వారి పిల్లలను పాఠశాలకు వెళ్లే విధంగా అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్ సోమవారం గిరిజనులక తెలిపారు. మండలంలోని కల్లి వెట్టు పంచాయితీ పరిధిలోని గిరిజన కాలనీలైన "మొక్కల చేను" గిరిజన కాలనీ పాఠశాలకు వెల్లని, బడి ఈడు పిల్లలు బయట ఉండడాన్ని గమనించారు. వారు పొలాలలో సంచారం చేస్తుండడంతో ఆయన వారిని గమనించి చదువు వలన కలిగే అవకాశం గూర్చి క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు అనంతరం పాఠశాలకు వెళ్లి విద్యార్థుల రాసిన పుస్తకాలు పరిశీలించారు చదువులో బాగా రాణించాలని వారికి హితబోధ చేశారు, అనంతరం కల్లివెట్టు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు, విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీశారు, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాల సహాయం చేస్తున్నది ప్రతి పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలియజేశారు.

వార్డు సమస్యలన్నీ తీరుస్తాం: వైస్ చైర్మన్

విశాలాంధ్ర - వెంకటగిరి : 11 వ సచివాలయం లో స్పందన కార్యకమం నిర్వహించిన 22 వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపట్ల మురళీ మరియు వెంకటగిరి మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతపట్ల ఉమా మహేశ్వరి వార్డు సమస్యల పై స్పందన సమావేశం నిర్వహించారుఅదే విధం గా గాంధీ స్ట్రీట్ సచివాలయం పరిధీ నందు దోమల నియంత్రణ- ప్రజల పాత్ర అవగాహన సదస్సు మన యువ ముఖ్యమంత్రివర్యులైన జగన్ మోహన్ రెడ్డి అదేశాల మేరకు 11వ సచివాలయం (గాంధీ స్ట్రీట్) పరిధీ లో 22వ వార్డు నందు దోమల నియంత్రణ- ప్రజల పాత్ర అనే అంశం పై అవ గాహన కార్యక్రమం. దోమలు ప్రజారోగ్యనికి ప్రధాన శత్రువులు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరి యాసిస్(బోధ వ్యాధి),డెంగ్యూ,శరిరంపై మచ్చలు,మెదడువాపు,కుష్టి , చికున్ గున్యా మెదలగు జబ్బులు వస్తాయని జాగ్రత్తగా ఉండాలనిలి వార్డులోని ప్రజలందరికి ఇంటింటికి తిరిగి తేలియజేసి మన ప్రభు త్వం ప్రజాలందరికి ఉచిత వైద్యం అందిస్తుందని వార్డు ప్రజలకు తెలియజేశారు. స్ట్రీట్ లైట్స్ సమస్యలు నీటి సమస్య,డ్రైనేజ్ సమస్యలు, ఇతర సంక్షేమ పథకాలలి పై వాలంటీర్ల నుండి సమస్యలు తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో 22 వ వార్డు ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. వీరితో పాటు సచివా లయ సిబ్బంది రాఘవేంద్రరావు మహిళ పోలీసు ప్రసన్న బాలా నాగమ్మ వెల్ఫేర్ సెక్రటరీ సుహసిని , మరియు 22 వ వార్డు వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

- సిఎంఓ గుణశేఖర్‌రెడ్డి, ఏఎల్ఎస్ఓ అజయ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల: ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్య అందించాలని సమగ్ర శిక్షా అభియాన్ సి.ఎం.ఓ.గుణశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఐరాల మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏ.ఎల్.ఎస్.ఓ.కో ఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డితో కలిసిసిఆర్పిలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ప్రధానంగా జగనన్న విద్యా కానుక, విద్యా కిట్లు విద్యార్థులకు అందించడం జరిగింది. విద్యార్థులు లేదా తల్లిదండ్రుల దగ్గర 100% బయోమెట్రిక్ చేయాలన్నారు. ప్రభుత్వ బడులు కార్పొరేట్ బడుల కన్నా అత్యధిక సదుపాయాలు వున్నాయని విద్యార్థులు పరిసరాల ప్రభావంతో ఉన్నత చదువులు చదివి ఎదిగే విధంగా సిఆర్పిలు ఉపాధ్యాయుల కు సహకరిస్తూ వారికి అవసరమైన సహాయం అందించాలన్నారు. అలాగే డ్రపౌట్స్ పిల్లలను పరిధిలోని పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వ క్షత పక్వాడ కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్, హ్యాండ్ వాష్ మౌలిక సదుపాయాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. నాడు నేడు పనులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సిఆర్పి తమ క్లస్టర్‌లోని పాఠశాల నందు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల పూర్తి డేటా సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో అపోలో హాస్పిటల్ గ్రూప్స్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



విశాలాంధ్ర - ఐరాల: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం అపోలో గ్రూప్స్ ఎండి సి ప్రతాప్ రెడ్డి కాణిపాకం విచ్చేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థాన చైర్మన్‌మోహన్‌రెడ్డి,దేవస్థానకార్యనిర్వ హణాధికారి వెంకటేశు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవే క్షకులు శ్రీని వాస్, అపోలో హాస్పిటల్స్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగ హారతి కార్యక్రమం



విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణం అనుకుని ప్రవహిస్తున్న స్వర్ణముఖి నదికి నీలకం తేశ్వర స్వామి దేవస్థానం వద్ద కార్తిక సోమవారం పురస్కరించుకుని సూళ్లూరుపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో గంగ హారతి కార్యక్రమంనిర్వహించారు. ఈకార్యక్ర మంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి లతో కలిసి తొలుత నీలకంటేశ్వర స్వామికి ప్రత్యేక పూజ లను సంజీవయ్య నిర్వహించారు. స్వర్ణముఖి నదికి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడు న్నర సంవత్సరం వ్యవధిలో జలకళ వచ్చిందని ఆయన అన్నారు. గంగా,యమునా, బ్రహ్మపుత్ర ,కృష్ణ, కావేరి, గోదావరి వంటి జీవనదులు వలె స్వర్ణముఖిలో నిత్యం జలం ప్రవహించడం ప్రకృతి తమ ప్రభు త్వాన్ని ఆశీర్వదించడమేనని ఆయన అన్నారు. నాయుడుపేట పట్టణానికి వరప్రసాధిని అయినటువంటి స్వర్ణముఖినది,కి కార్తీకసోమవారం నాడు గంగహారతి కార్యక్రమం నిర్వహించడం తమకు ఎంతో సంతో షంగా ఉందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,, పట్టణప్రజలు పాల్గొన్నారు.

ఆదరణకు నోచుకోని పాడిపేట శేషాద్రినగర్ హౌసింగ్‌కాలనీ



విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పాడిపేట పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ గృహ కల్ప పథకం కింద ఇళ్ల నిర్మాణం చేప ట్టి తిరుపతి నగరపాలక సంస్థ ఎటు వంటి సౌకర్యాలు కల్పించలేదని శేషాద్రి నగర్ హౌసింగ్ కాలనీ ప్రజలు వాపో యారు. తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. సోమవారం పాడిపేట శేషాద్రి నగర్ హౌసింగ్ కాలనీలో గడప గడపకు మహాపాదయాత్ర నిర్వహించిన ఎంపీపీ మోహిత్ రెడ్డికి ప్రజలు తమ గోడును వెళ్ళబుచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ తీసుకొని హౌసింగ్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పక్కాగా అమలు జరిగేలా కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఇళ్ల నిర్మాణం నుంచి పూడి రహదారి నుంచి నివాస గృహాలకు ఎటువంటి రహదారి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని అవేదన వ్యక్తం చేశారు. కాలువలు శుభ్రపరచడం లేదని తెలియజేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్దిదారులకు కేటాయించిన క్రమంలో నిర్వహణ బాధ్యత చేపట్టాల్సిన నగరపాలక అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతి లబ్దిదారు నుంచి రూ.85 వేల చొప్పున రూ.25 కోట్లు చెల్లింపులు రాబట్టిన నగరపాలక సంస్థ నిర్వహణ బాధ్యతలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ ధనముని రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ హేమాద్రి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుమలయ్య, బ్రాహ్మణపట్టు మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎ.పి.ఆర్.ఎస్.జె. జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌కు ఘనసన్మానం



విశాలాంధ్ర - రేణిగుంట : ఎ.పి.ఆర్.ఎస్.జె. జిల్లా అధ్యక్షుడు, రేణిగుంట తహసీల్దార్ శివప్రసాద్ ను తిరుపతి డివిజన్ వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు చెంగల్రాయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రేణిగుంట తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఎ.పి.ఆర్.ఎస్.జె. జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు గాను శివ ప్రసాద్ ను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సం దర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ వి.ఆర్.ఓ. లకు రాష్ట్రవ్యాప్తంగా అండగా ఉంటామని, వారి సమ స్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. అనంతరం తిరుపతి డివిజన్ వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు చెంగల్రాయులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలోని ఉద్యోగులకు ఏపీఆర్జేసీ ఎంతో అండగా నిలబడుతుందని, మా సమస్యలపై పోరాడుతూ మాకు అండగా జిల్లా అసోసియేషన్ ఉండాదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తిరుపతి విఆర్ఓ సంఘ అధ్యక్షుడు బాలాజీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, వి.ఆర్.ఓ. లు హేమంత్, భాస్కర్, బాబూ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పులివర్తి నాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు, టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ వద్ద ఉన్న నాని నివాసానికి ఉదయాన్నే పార్టీ నాయకులు తరలి వచ్చి శుభాకాంక్షలు చెప్పారు. తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం కూడలిలో మాజీ ఎంపిటిసి యు.మునిశేఖర్ ఆధ్వర్యంలో పులివర్తి నాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ రంగులతో అభిమానులు ఏర్పాటు చేసిన పెద్ద కేక్ ను పులివర్తి నాని కట్ చేశారు. రవి ప్రసాద్,మునిశంకర్ ,శంకర్, చంద్రశేఖం,బాబు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పులివర్తి నానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్షయక్షేత్రంలో అన్నదానం చేశారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

75 సంవత్సరాల కల నెరవేరనుంది

విశాలాంధ్ర-కార్వేటినగరం: కనికాపురం గ్రామ ప్రజల కల ఏడు దశాబ్దాల అనంతరం నెరవేర నుందని వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. సోమవారం ఎంపీపీ లత ఆదేశాల మేరకు కొటార్వేడు పంచాయతీ కనికాపురం గ్రామాన్ని వైఎస్సార్సీపీ నాయకులతో పాటు అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన గ్రామానికి రోడ్డు సౌకర్యంలేదని గ్రామస్తులు ఎంపీపీ దృష్టికి తీసుకు రావడం. జరిగిందన్నారు. దీంతో స్పందించిన ఎంపీపీ లత వెంటనే అధికారులతో కలసి గ్రామాన్ని సందర్శించి రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. వారం రోజుల్లో కనికాపురం గ్రామస్తుల కలలు నెరవేరనుందని చెప్పారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కాపు సామాజిక వర్గం సుమారు 70 కుటుంబాలు నివాసం ఉంటూ ప్రతి ఎన్నికల్లో టీడీపీకి వెన్నుగా నిలిచిన గ్రామాన్ని చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకో లేదని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాపులకు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు నిండిన మహిళల పేరుతో కాపు నేస్తం పథకం కిందా అర్హతే ప్రామాణికంగా రూ.18.750 వారి ఖాతాల్లో జమ చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇక చంద్రాబు మాటలు: నమ్మబోమని తమ గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తున్న వైఎస్సార్సీపీతో రుణపడి ఉంటామని జగనన్న ప్రభుత్వానికి బ్రహ్మరథం పడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలారాణి, కేవీఎం పరం సర్పంచ్ వెంకటేష్, ఎంపీడీవో మోహన మురళీ,కార్యదర్శి వాణి, వైఎస్సార్సీపీ నాయకులు జేమ్స్, పురంధర్, ఎంపీటీసీ మురగయ్య, లోకనాధనాయుడు, పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించమంటే కేసులు పెడతా నంటాడు

-ఎమ్మార్వో పై సభ్యుల ఆరోపణ

విశాలాంధ్ర-ఎస్ఆర్ పురం:ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో ను కోరితే, ముందు బయటికి వెళ్ళు లేకుంటే కేసు పెడతానంటూ దుర్భాషలాడుతాడని వైస్ ఎంపీపీ గీత, సర్పంచ్ డిల్లయ్య సభ్యులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ సరిత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో భాగంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ సభ్యులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాల్సి ఉందని సూచించారు. ఈ క్రమంలో శాఖల వారిగా అధికారులు తమ పరిధిలో ఉన్న విధులను వివరించారు. అనంతరం ఎమ్మార్వో షబ్బీర్ భాష రెవెన్యూ శాఖ పరంగా చర్చించాలని కోరారు. ఈ సందర్భంలో కొత్తపల్లి సర్పంచ్ డివి దిల్లేయ్య కల్పించుకొని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి ప్రక్కన మురికి కాలువ సమస్యను పరిష్కరించాలని గత సర్వ సభ్య సమావేశంలోని తెలుపడం జరిగిందన్నారు. మూడు నెలలు కావస్తున్న ఆ సమస్యను పరిష్కరించడంలో తాసిల్దార్ ఎఫలమయ్యారని ఆవేశం వెళ్లగక్కారు. సమావేశంలో భాగంగా వైస్ ఎంపీపీ గీత సంధిస్తూ గత మూడు నెలలకు ముందు మరణ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని దాఖలు చేశామన్నారు. ఆ ధృవీకరణ పత్రం ఏమైందని ఎమ్మార్వో ను అడిగితే నీకు ఇష్టం వచ్చిన వారిచే చెప్పుకో పో లేకుంటే కేసు పెడతానని అనడం సమంజసమని సబ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ పై కారణాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని సూచించారు. అలాగే వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుండడం హర్ష నియమన్నారు. సంక్షేమ పథకం అమలులో వాలంటీర్ల కృషి అభినందనీయమన్నారు. రామన్న అధికారంలో ఎన్నికల జరగడం అందరికీ తెలిసింది, ప్రజా ప్రతినిధులు కూడా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల దృష్టికి సూచించి అమలు చేయడం మన కర్తవమని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, డి సిసిబి డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎన్ని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మేలేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం పూజలు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్నటువంటి శ్రీ మేలేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు.మొదటగాఆలయ అర్చకులు చేతుల మీదగా స్వామి వారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి,అభిషేకాలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులను కనువిందు చేసేలా స్వామి వారిని అలకరించి , 11 గ్రామాల భక్తులు నడుమ దీపారాధన నిర్వహించారు. ఆలయ ప్రాగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి శివనామాలు,భజనలు చేసి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 11 గ్రామాలకు చెందిన భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ నుండి ప్రశంసా పరతం అందుకున్న వైద్యాధికారిణి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి జానకి రావు ఫ్యామిలీ ఫిజీషియన్ విధానములో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంస పత్రం అందుకున్నారు. చిత్తూరులో సోమవారం జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ వైద్యాధికారిణి జానకి రావు కు ప్రశంసా పత్రం అందజేశారు.

గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-ఐరాల: ఐరాల మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మధుబాల, కార్యదర్శి శివప్రసాద్ గార్ల సూచన మేరకు ముగింపు వేడుకలు గ్రంథాలయ అధికారి సుజాత ఆధ్వర్యంలో ఐరాల గ్రంథాలయంలో వేడుకగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐరాల ఎస్సై వెంకటేశ్వర్లు, ఎంపీపీ మోహన్, వైస్ ఎంపీపీ నిత్య సురేష్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా పుస్తకాలు చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని, పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులు మేధావులుగా తయారవుతారని తెలిపారు. విద్యార్థులందరూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరియు కథల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మెమోంటోలు మరియు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ పోటీలలో ఐరాల ఎంపీపీ స్కూల్, బెస్తపల్లి ఎంపీపీ స్కూల్, నాగవండ్లపల్లి ఎంపీపీ స్కూల్, జడ్పీ హైస్కూల్ ముదిగోళం, ఐరాల జడ్పీ హైస్కూల్, విద్యార్థులు పోటీలలో పాల్గొని అవార్డులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ధనచంద్రారెడ్డి, మాతృభూమి ఫౌండేషన్ సభ్యులు వినోద్ కుమార్, ఉపాధ్యాయులు ఎర్రయ్య, మహమ్మద్ సాహెబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరాడంబరంగా పులివర్తి నాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :టిడిపి చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు, టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు.తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ వద్ద ఉన్న నాని నివాసానికి ఉదయాన్నే పార్టీ నాయకులు తరలి వచ్చి శుభాకాంక్షలు చెప్పారు.తుమ్మలగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు బిరుదాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పులివర్తి నాని జన్మదిన వేడుకలను పూతలపట్టు - నాయుడు పేట జాతీయ రహదారి రామానుజ పల్లి కూడలిలో ఘనంగా నిర్వహించారు.అనంతరం పార్టీ రంగులతో బిరుదాల భాస్కర్ రెడ్డి ఏర్పాటు చేసిన పెద్ద కేక్‌ను పులివర్తి నాని కట్‌చేశారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు అంతా ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఎస్.రాజేష్,యం.వరదరాజులు, యం.అయ్యప్ప,ఎస్.మురుగ, ఓ.కేశవులు శెట్టి, కె.శ్రీనివాసులు, బి.తులసిరామి రెడ్డి,మోహన్ యాదవ్,దిలీప్ యాదవ్,మురళి రెడ్డి,చెంచు శేఖర్,మునిబాలిరెడ్డి, కె.సావిత్రి,బిందు,సరళ,రాజా, మునీంద్ర, జి.చెంగల్రాయ నాయుడు,బాలాజీ తదితరులు నానిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ధరలకు అనుగుణంగా హమాలీలకు కూలీ రేట్లు పెంచాలి

- ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు యస్. నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జనరల్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ముఖ్యుల సమావేశం శేషాపిరాన్ వీధిలో వై.డి.దాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఏ. సత్యమూర్తి లు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి నిత్యవసర ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు లేకపోవడంతో ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లు చాలక పోవడంతో హమాలి కార్మికుల కుటుంబాలు వస్తున్న ఆదాయంతో కుటుంబాలు గడవలేక, కుటుంబాన్ని పోషించుకోలేక, పిల్లలను చదివించుకోలేక ఇంటి బాదుగలు కట్టలేక ఇబ్బందులకు గురి అవుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు, షాప్ యజమానులు యూనియన్ నాయకులతో చర్చించి మానవతా దృక్పథంతో ఆలోచించి న్యాయమైన కూలీ రేట్లు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చిత్తూరు జనరల్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్న తంబి, దాసు, హేమకుమార్ కమల్, నాగరాజ, మణీ,పయని, గణేష్, చలపతి ,మధుసూదన్ రావు, వినాయగం, కాళీ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

ఏం తల్లీ బాగున్నావా...జగనన్న ప్రభుత్వం ఎలా ఉంది... పథకాలన్నీ అందుతున్నాయా:ఎమ్మెల్యే వెంకటేగౌడ

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో సోమవారం బోయచిన్నాగనపల్లి పంచాయతీ లో నిర్వహించిన గడప గడప కు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రతి గడప కూ చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ ఏం తల్లీ బాగున్నావా... జగనన్న ప్రభుత్వం లో పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా... గత మూడేళ్లుగా మీ గడప వద్దకు వాలంటీర్లు అందించిన సంక్షేమ పథకాలతో మీరు తృప్తి గా ఉన్నారా. అంటూ ఆద్యంతం పలకరింపులతోనే కొనసాగింది. అంతకు మునుపు మంగళూరు - తిరువన్నామలై జాతీయ రహదారి పై ఏడు చుట్ల కోట నుండి చింతమాకులపల్లి మీదుగా సుమారు ఒక కోటి ముప్పై మూడు లక్షల రూపాయల ఏఎంసి నిధులతో బి. టి రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం కడతనాయనపల్లి, కొత్తూరు, రామనాథపురం, లింగాపురం గ్రామాల్లో జెడ్పీ ఛైర్మన్ జి. శ్రీనివాసులు (వాసు) తో కలసి పర్యటించారు. అలాగే తమ దృష్టికి వచ్చిన చిన్న చిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేశారు. .కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హేమంత్ రెడ్డి , ఎంపిపి యువరాజ , మండల కన్వీనర్ బాలగురునాథ్ , జడ్పి ప్రత్యేక ఆహ్వానితులు గౌస్ , వైస్ ఎంపిపి లు లక్ష్మణ్ రెడ్డి , తమిమ్ గారు, సింగల్ విండో చైర్మన్లు గోపిరెడ్డి , ధవనం భక్త , సర్పంచ్ సులోచన జయప్ప గ, ఎంపిటిసి అంజలి నారాయణస్వామి , రెస్కో డైరెక్టర్ భూపతి , సర్పంచులు, ఎంపిటిసిలు, కన్వీనర్లు, వార్డ్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భూ పంపిణీలో అర్హులైన వారికి ప్రాధాన్యత ఇవ్వాలి

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

విశాలాంధ్ర-ఐరాల: రాష్ట్ర ప్రభుత్వం అందించే భూ పంపిణీలో ఎప్పుడైనా నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. సోమవారం పూతలపట్టు మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గం దళితుల నియోజక వర్గమని నియోజకవర్గంలోని ఎక్కువ శాతం నిరుపేదలు ఉన్నారని ప్రభుత్వం అందించే పథకాలు వారికి ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలు రాష్ట్రంలోని పూతలపట్టు నియోజకవర్గం రెండో స్థానంలో ఉందని హౌసింగ్ అధికారులు జగనన్న కాలనీలు మాత్రం అసంపూర్తిగా పెట్టి ఉన్నారని డిసెంబర్ 30 లోపు అన్ని గృహాలు పూర్తి చేసి గృహప్రవేశలు చేయాలని హౌసింగ్ అధికారులు ఆదేశించాడు. ఉపాధి హామీ పశువర్ధన శాఖ వారు గ్రామాలకు వెళ్లి ప్రభుత్వం అందించే పథకాలు గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు నియోజకవర్గం లో ఈ మధ్యకాలంలో ఏనుగుల దాడి చేసి ఒక రైతు చనిపోవడంతో పాటు పంట నష్టం జరిగిందని వాటికి నష్టపరిహారం వెంటనే అందించాలని పాస్టర్ అధికారులు ఎమ్మెల్యే ఆదేశించాడు. జెడ్పిటిసి దేవిక మాట్లాడుతూ పీలేరు డిపోకు చెందిన పల్లె వెలుగుల బస్సులు తిమ్మిరెడ్డి పల్లి వద్ద నిలపడం లేదని దీనివల్ల విద్యార్థులు మహిళలు ఇబ్బందులు గురవుతున్నారని రాత్రి సమయాల్లో మరి ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ఎంపీడీవో గౌరీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన జగనన్న హౌసింగ్ కాలనీలను పూర్తి చేయించే బాధ్యత స్థానిక ఎంపిటిసిలు సర్పంచులు తీసుకోవాలని తెలిపారు. ప్రతివారం సచివాలయ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ఫీల్డ్ కి వెళ్లిన లబ్ధిదారులు స్పందించడం లేదని తెలిపారు. పి కొత్తకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ పావని మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ఇక్కడికి వచ్చి వైద్య సేవలు అందించుకోవాలని తెలిపారు సర్పంచ్ పద్మజ రాణి మాట్లాడుతూ పి కొత్తకోట రైతు భరోసా కేంద్రంలో డ్రిప్ ఇరిగేషన్ కి రైతులు సబ్సిడీ కింద నగలు చెల్లించారని అందులో కొంతమందికి మాత్రమే వచ్చిందని మిగతా వారికి రాలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురళీకృష్ణ తాసిల్దార్ విజయభాస్కర్ సర్పంచ్ సంగం అధ్యక్షులు జయచంద్ర రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి విప్ యతీష్ కోఆప్షన్ సభ్యులు ఖాదరవల్లి. ఎంపిటిసిలు వైద్యులు అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నటువంటి 15,000 జీతానికి జీవో విడుదల చేయాలి. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ ఈరోజు ఈరోజు చిత్తూరు జిల్లా ఆశా కార్మికుల ముఖ్యుల సమావేశం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు చందా మరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆశా కార్మికులు చాలీచాలని జీతాలతో గ్రామాల్లో పని చేస్తూ ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ గర్భవతులను నవజాతి శిశువులను సంరక్షిస్తూ ప్రతి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రజల దగ్గర చేరవేయడం జరుగుతున్నది. గతంలో ఉన్న పద్ధతి ప్రకారమే ఆశాలను సచివాలయానికి బదలాయింపు చేయకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఇప్పటికైనా సాను కూలంగా స్పందించి ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి కలిపి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు సుజాత గారు జిల్లా కార్యదర్శి సలీన గారు చందా మరి రూపా రుక్మిని లక్ష్మి గౌరీ స్వర్ణలత కవిత అరుణ అరుణ సరస్వతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ హాస్టల్స్‌లో మెరుగైన వసతులు కల్పించాలి: టీఎన్ఎస్ఎఫ్



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు కోబాక లక్ష్మణ్ డిమాండు చేశారు. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహం పరిశీలించారు. అక్కడ సమస్యలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారితో కలసి భోంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో ప్రభుత్వ వసతి గృహాల అభివృద్ధికి పెద్ద పీట వేసేదన్నారు. ప్రభుత్వం వెంటనే మెస్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాలవాయి హేమంత్, ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి విగ్నేష్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని చాముండేశ్వరీ దేవాంగ చేనేత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నీలకంఠేశ్వర ఆలయం వద్ద కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్తీక వన భోజనాలకు ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు మిద్దెల హరి హాజరయ్యారు. ఈయనతో పాటు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి)చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి, చంద్ర మౌళి హాజరయ్యారు. వీరు నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం సుమారు వెయ్యి మందికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి త్యాగరాజు, వైసీపీ వరదయ్యపాలెం మండల నాయకులు తిలక్, రవి, మురళీకృష్ణ, కార్యనిర్వాకులు చల్లా సుధా, రామయ్య, చంద్రయ్య, నున్న బాలసుబ్బయ్య, పోలయ్య, వెంకటేశు, శంకరయ్య, కన్నావెంకటేశ్వర్లు, చల్లాచెన్నయ్య, నున్నా సుధాకర్, చల్లా జయరామయ్య, గురునాథం, శేషయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఆసారే షరీఫ్, గయ్యైరామి పండుగ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆసారే షరీఫ్, గయ్యైరామి పండుగ మత సామరస్యానికి కులమతాలకు అతీతంగా హజ్రత్ సయ్యద్ జుంలేషా పీర్ దర్గా వారి అనుబంధ మసీదు నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ దర్గా నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ ఆధ్వర్యంలో పై కార్యక్రమంలో సజావుగా సాగేటట్లు దర్గా ఉరుసు కమిటీ, భక్తులు యొక్క సహాయ సహకారంతో గార్మి పండుగ, ఆ సరే షరీఫ్ నిర్వహించి లోక కళ్యాణ అర్థం ప్రార్థనలు జరిపించారు. తదుపరి మొహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి యొక్క పవిత్రమైన కేశములు వారి యొక్క మనవాళ్ళు అయినా హాజరత్ ఇమామే హసన్ హాజరత్ ఇమామే హుస్సేన్, వారి అనుచరులు హాజరత్ అలీ రజి అల్లాహ్ తల అన్హు యొక్క పవిత్రమైన వస్తువులు భక్తుల దర్శనార్థం చెన్నై నుండి అత్యంత భక్తి తో మత పెద్దలు అల్లమా ముఫ్తి సయ్యద్, రిజ్వాన్ సాహెబ్, అంజద్ అజకాని, మహమ్మద్ షాబుద్దీన్, ఆరిఫ్ సాబ్, యాకూబ్ సాబ్, సయ్యద్ ఇసుఫ్, ముతవల్లి మిర్జాన్ సాహెబ్ వీరందరి సమక్షంలో దర్గా అనుబంధమైన మసీదులో కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. తదుపరి దర్గా వద్ద వచ్చిన భక్తుల కోసం అన్నదానం జరిపించి తదుపరి దర్గాల ప్రత్యేక ఫాతిహా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు అయినా గరికపాటి రమేష్ బాబు, గుమ్మల్ల రాజేశ్వరరావు ఎంఎస్ జమురుద్ భాష, మహబూబ్ షరీఫ్, మొహమ్మద్ బావ జాన్, షకీల్, అబ్దుల్ ఘని, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

కులవివక్షను నిర్మూలిద్దాం: కేవీపీఎస్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమసమాజ పురోగతికి ప్రతిబంధకంగా ఉన్న కుల వివక్షను కూకటి వేళ్లతో పెకలించడానికి కలిసికట్టుగా పోరాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దేశాండి అరుణాచలం పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో తిరుపతి జిల్లా కేవీపీఎస్ జిల్లా ప్రప్రథమ మహాసభలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ప్రదర్శన చేసి... అక్కడే బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం సీఐటీయూ కార్యాలయంలో ప్రారంభించిన మహాసభలనుద్దేశించి అరుణాచలం మాట్లాడారు. స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్లు దాటిపోతున్నా సమాజంలో ఇంకా కుల వివక్ష, జాత్యాహంకారం సమసి పోలేదని వాపోయారు. ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కాక ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై కులం, జాతి, మతం పేరిట దాడులు అధికమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన, దళిత బిడ్డలపై దాడి జరిగితే అట్రాసిటీ చట్టాలు అక్కరకు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన తండాలు, దళిత వాడల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కేటాయిస్తున్న సబ్ ప్లాన్ నిధులను సైతం జగన్ సర్కార్ దారి మళ్లించి సంక్షేమ పథకాలకు వాడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు వందవాసి నాగరాజు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్ధన్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్టీ శ్రీను, డివిజన్ కార్యదర్శి రెడ్డిపల్లి సురేష్, కేవీపీఎస్ నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య, ముని రమణయ్య, రమేష్, రాజా, వెలివేంద్రం, కుప్పమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర - గంగవరం: మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం మంగళ వారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షులు ఎన్. వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించ బడుతుందని ఎంపీడీఓ శివ ప్రసాద్ తెలిపారు. సమావేశానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

డ్రోన్ సర్వే తో శాశ్వత భూ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: డ్రోన్ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మండల కోఆప్షన్ సభ్యులు సైఫుల్లా అన్నారు. పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లెలో సోమవారం డ్రోన్ సర్వే ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ డ్రోన్ సర్వే కు రైతులు సహకరించాలని అన్నారు. భూములు డ్రోన్ సర్వే ద్వారా భూ రికార్డులు భద్రంగా నమోదు అవుతాయని రైతులకు డ్రోన్ సర్వే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ సురేంద్ర,వైసిపి నాయకులు రాజమూర్తి, మునిరత్నం , వైసీపీ యువ నేత రూఖేష్, వీఆర్వో రాజశేఖర్, కార్యదర్శి బాబు, సర్వేయర్ ప్రకాష్ ,సచివాలయ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్లో ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర -కార్వేటినగరం: ఇంటర్న్‌షిప్లో ఉపాధి అవకాశాలు అవకాశాలు సులభంగా అందిపుచ్చుకోవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.విజయులు రెడ్డి తెలిపారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఫిజిక్స్ అధ్యాపకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇంటర్న్ షిప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా కేఆర్ ఇండిస్ట్రీ అధినేత డాక్టర్ కేసీ కమలాకర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయంలోనే ఉపాధి పై అవగాహన కలిగి ఉండాలని, దానికి తగిన విధంగా ఇంటర్న్ షిప్ ద్వారా ఉపాధికి కావాల్సిన నైపుణ్యాలను అందిపుచ్చుకోవడంతో ఉపాధి సాధనలో విజయం సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాకు కాస్త గూడు కల్పించండి

విశాలాంధ్ర-పాలసముద్రం: మాకు కాస్త గూడు కల్పించండి అయ్యా అంటూ ఒక భర్తను కోల్పోయిన మహిళ అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది తిరుమల రాజపురం చెందిన కలయివాని అనే మహిళ కు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసింది దీనిని నమ్మి ఇల్లు కట్టుకోవడానికి అంతా సిద్ధం చేసుకున్నాక తీరా అధికారులు వచ్చి మీకు ఇల్లు మంజూరు కాలేదని అనడంతో ఆ మహిళ ఆవేదనకు అంతా అంతా కాదు అసలే భర్త లేదు అందులోనూ ముగ్గురు పిల్లలను పెట్టుకొని ఎక్కడ ఉండాలో తెలియక మహిళ దిక్కుతోచని పరిస్థితిలో ఉంది దీనిపై హౌసింగ్ ఏఈ దామును వివరణ కోరగా మా దృష్టికి వచ్చిందని ఇంక పది రోజుల్లో 200 ఇండ్లు మంజూరు అవుతాయని ఇందులో ఆమెకు తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన అన్నారు

శివాలయాల్లో కార్తీకమాసం పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం జాండ్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం, దేవళంపేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివర సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగాఅలంకరించి అర్చనలు, పూజలు జరిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు,ఫణీ ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పులివర్తి నానికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పలమనేరు : టిడిపిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులివర్తినాని గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చాంద్ బాషా మాజీ కౌన్సిలర్ సుబ్రమణ్యం గౌడ్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాజాఫీర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజ్, గంగవరం మండలం కీలపట్ల సర్పంచ్ చంద్రశేఖర్, నదీమ్ లతోపాటు తదితరులు పాల్గొని జిల్లా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు.

ఏడుగురు జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర -పులిచెర్ల : పులిచెర్ల గొల్లవాని చెరువు సమీపంలోని మామిడి తోపులో సోమవారం జూదం ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. జూదం ఆడుతున్న వారి నుంచి రూ 7500 రూపాయలు నగదు ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ధర్నాలో పాల్గొన్న బైరెడ్డిపల్లె తెలుగు యువత

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నవంబర్ 21వ తేదీన జాబ్ క్యాలెండర్ పై చిత్తూరు కలెక్టరు ఆఫీస్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు చిత్తూరుజిల్లా తెలుగు యువత అధ్యక్షులు మరియు పలమనేరు తెలుగు యువత అధ్యక్షులు పి వి భువనచంద్ర గౌడు మరియు బైరెడ్డి అరుణ్ , రఘుపతి, సుధాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసన తెలియజేశారు.

రామాలయంలో శ్రీరామ కోటి పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలం ఆర్ కే వి బి పేట గ్రామంలోని రామాలయం ఆలయంలో గ్రామంలోని ప్రజలు కలిసి కోటి సార్లకు పైగా శ్రీరామ నామమును వ్రాయడం పూర్తయిన సంద ర్భంగా ఈ పుస్తకాలను కడప జిల్లాలోని ఒంటిమిట్ట రామాలయమునకు సమర్పించుటకు కారేటి గురుస్వామి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పుస్తకాలను తీసుకుని వెళ్లడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ రామకోటిని వ్రాసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నాక్ కు సిద్ధంకావాలి

ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి
- ఎస్వీయూలో వివిధ విభాగాల సందర్శన

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. వర్సిటీలోని ప్రకాశం భవనం, సైన్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను ఆకస్మికంగా సందర్శించారు. వివిధ విభాగాలలో నాక్ కమిటీ ముందు ఉంచవ ల్సిన సంబంధిత రికార్డులను పరిశీలించారు. వర్సిటీలోని వివిధ విభాగాల్లో జరు గుతున్న అభివృద్ధి పనులను గురించి ఆరా తీశారు. ఆయా విభాగాలలోని అభి వృద్ధి పనుల గురించి విభాగాధిపతులతో చర్చించారు. అనంతరం ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభంతో సమావేశమై ఆర్ట్స్ కళాశాల పరిధిలో నాక్ కమిటీకి సమర్పించవలసిన వివిధ రికార్డులను, బోధన, పరిశోధన, ఇతర అభివృద్ధి అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాక్ కమిటీ త్వరలో వర్సిటీని సందర్శించనున్న నేపథ్యంలో కమిటీ ముందు ఉంచవలసిన అన్ని రకాలరికార్డులను, బోధన, పరిశోధనా అంశాలకు సంబంధించిన గత ఐదు సంవత్సరాల రికార్డులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. బోధన, భోధనేతర సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావాలని సూచించారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. వర్సిటీలో చాలాకా లంగా మరు గున పడిన కుర్చీలు, టేబుల్స్ ఒక చోటికి చేర్చి వాటికి మరమ్మ తులు చేయిం చి తిరిగి ఆయా విభాగాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీ రింగ్ అధికారులను ఉపకులపతి ఆదేశించారు. నాక్ కమిటీ సందర్శనకు ప్రతి విభాగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ విభాగాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. వర్సిటీలోని అన్ని భవనాలు, విభాగాలలో త్రాగునీరు, కరెంటు, మూత్రశాలల సదుపాయాలు సక్రమంగా ఉండేవిధంగా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇంజనీర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య జి. పద్మనాభం, ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు సురేంద్ర నాథ్ రెడ్డి, ఆచార్య ఏ. సుధాకరయ్య, ఆర్ట్స్ కళాశాల ఏవో మణి, అకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ ఐఎస్ కిషోర్, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలోదుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - గూడురు : గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో మధు రెడ్డి లేఅవుట్ లోని గిరిజన కాలనీలో సొల్లేటి వెంకట సుబ్బయ్య దాతృత్వంతో సోమవారం 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షుడు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటివరకు నాలుగు గిరిజన కాలనీలో రోటరీ వెస్ట్ క్లబ్ తరపున దుప్పట్ల పంపిణీ చేశామన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృ తంగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటేరియన్లు సీనియర్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నాశిన నాగులు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక సోమవారం

విశాలాంధ్ర - ఎర్రావారిపాలెం : ఎర్రావారిపాలెం మండలం నెరబైలు పంచాయతీలో వెలిసిన ప్రముఖ ప్రసిద్ధి కాంచిన తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో ఈశ్వర స్వామి కార్తీక సోమవారం పురస్కరించుకొని తలకోన సిద్దేశ్వర స్వామి కి ఆలయ చైర్మన్ జై కుమార్ ప్రధాన అర్చకులు స్వామి వారిని అభిషేకం నిత్యాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున ఉపవాస దీక్షలో సిద్దేశ్వర స్వామి సన్నిధిలో కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఆలయ కమిటీ చైర్మెన్ నెంబర్లు పాల్గొన్నారు.

వాహన వేలం పాటలు : సెబ్ సీఐ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సెబ్ కార్యాలయంలో మంగళవారం ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలకు వేలంపాట.నిర్వహించనున్నట్లు సెబ్ సీఐ పీ. విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం సెబ్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్, జిల్లా అడిషనల్ ఎస్పీ సుప్రజల ఆదేశాల మేరకు గూడూరు సెబ్ ఉన్నతాధికారులు రవి కుమార్, జానకిరామ్ ల సమక్షంలో 14 కేసులలో పట్టుబడిన మద్యం ధ్వంసం చేయనున్నట్లు తెలిపారు. అలాగే గూడూరు, వాకాడు స్టేషన్ల పరిధిలోని రెండు ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్ కార్డుతో మంగళవారం ఉద యం పది గంటలకు గూడూరు సెబ్ కార్యాలయానికి చేరుకోవాలని కోరారు.

ఇరుగుళం గ్రామంలో చోరీ

లక్ష రూపాయలు విలువ చేసే బంగారం నగదు అపహరణ.

విశాలాంధ్ర - సత్యవేదు: సత్యవేదు మండలం శ్రీసిటీ పరిది లోని ఇరుగుళం గ్రామంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది .వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఇంట్లోకి గుర్తు తెలియని కొందరు దుండగులు లోనికి ప్రవేశించి బీరువాలో దాచిన లక్ష రూపాయలు విలువ చేసే 20 గ్రాముల బంగారం, 5000 రూపాయలు నగదును అపరించుకొని వెళ్లారు. బాధితులు కథనం మేరకు వివరాలు.ప్రస్తుతం సుశీల్ కుమార్ రెడ్డి ఇంట్లో తల్లి నివసిస్తోంది.ఈ నేపథ్యంలో ఇంటికి బేగాలు వేసి కుమారుడు నివసిస్తున్న చెన్నైకు రెండు రోజుల క్రితం బయల్దేరి వెళ్ళింది.ఈ క్రమంలో ఆదివారం రాత్రి కొందరు దుండగులు ప్రధాన ప్రవేశం ద్వారా బీగాలను పగలగొట్టి లోనికి ప్రవేశించి మూడు బీరువాలను తాళాలు పగలగొట్టారు.అందులో ఒక బీరువాలో దాచి ఉంచిన 20 గ్రాముల బంగారు 5000 రూపాయలు నగదు ను అపహరించారు. తదనంతరం లాకర్ వద్దకు వెళ్లి దాన్ని తెరవడానికి ప్రయత్నం చేశారు.కానీ లాకర్ తెరవడానికి సాధ్యం కాకపోవడంతో దుండగులు వెళ్లిపోయారు.సోమవారం ఉదయం పక్కింటి వారు తలుపులు తెరిచి ఉంచడానికి గమనించి సమాచారాన్ని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డికి ఫోన్ ద్వారా అందించారు. ఈ నేపథ్యంలో హుటా హుటిన ఇరుగుళం చేరుకోవడంతో బీగాలు పగులు గొట్టి ఉండడానికి గమనించి సమాచారాన్ని శ్రీ సిటీ పోలీసులకు అందించారు.దీంతో శ్రీ సిటీ డిఎస్పి జగదీష్ నాయక్,సీఐ శ్రీనివాసులు,ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితరుల బృందం వెంటనే సంఘటనా స్థలం చేరుకుని చోరీపై ఆరా తీశారు. బాధితులను విచారించారు.దీంతోపాటు తిరుపతి నుంచి చేతి వేలి ముద్రల నిపుణులు ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బృందం ఇరుగుళం చేరుకొని బీరువా,లాకర్ తదితరచోట్ల వేలిముద్రలు సేకరించుకొని వెళ్లారు.బాధితుల ఫిర్యాదు మేరకు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్టు సంబంధిత శ్రీసిటీ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ చెప్పారు.

ఆన్‌లైన్ విధానంలో ఎపిఎస్పిడిసిఎల్ ఇంటర్నల్ ఆడిట్

ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ వి.ఎన్.బాబు

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్ పిడిసిఎల్) పరిధిలోని ఇంటర్నల్ ఆడిట్ విధానంలో విప్లవాత్మక మార్పులను తీసుకురానున్నట్లు ఆసంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్.బాబుపేర్కొన్నారు. తిరుపతిలోని ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాల యంలోని సమావేశమం దిరంలో సోమవారం సంస్థ పరిధిలోని అకౌంట్స్ విభాగపు అధి, కారులు, ఇంటర్నల్ ఆడిటర్స్, ఆడిట్ అసిస్టెంట్లతో ఎపిఎస్పి డిసిఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్.బాబు, డైరెక్టర్ (టెక్నికల్" హెచ్ఆర్‌డి) ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డిలు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.ఎన్.బాబు మాట్లా డుతూ మరో రెండు నెలల్లో ఇంటర్నల్ ఆడిట్ ఆన్‌లైన్ విధానాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు తెలియజేశారు. నేటిసమాజంలో దినది నాభి వృద్ధి చెం దుతున్న ఆధునిక సాంకేతికతను అంది పుచ్చు కుంటూ ఆడిట్ విధానాన్ని సరళీకృతం చేసేందుకు చర్యలు చేపడుతు న్నామనితెలిపారు. తద్వారా ఆడిటింగ్ ను పారదర్శ కంగా, త్వరిత గతిన పూర్తి చేసేందుకు అవకాశం వుం టుందని వివరించారు. అనంతరం డైరెక్టర్ ఎన్.వి.ఎస్.సుబ్బరాజు మాట్లాడుతూ విద్యుత్‌నష్టాలను తగ్గించడంలో ఆడిట్ విభాగం ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. డైరెక్టర్ కె.శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఆడిట్ విధానాన్ని ఆటోమేషన్ చేయడం ద్వారా ఆడిటింగ్ ప్రాసెస్ వేగవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎపిఎస్పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు వై. లక్ష్మీనరసయ్య, కె.ఆర్.ఎస్.ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు యం.రవి, డి. సురేంద్రరావు,పేఆఫీసర్‌యం. గాయత్రీభాయి, సీని యర్ అకౌంట్స్ ఆఫీసర్ యం.శ్రీకాంత్, అకౌంట్స్‌ఆఫీసర్లు ప్రసన్నాంజనేయులు,నరేంద్ర,శ్రీధర్ ,లక్ష్మీ నారాయణ,రామస్వామిలు, సంస్థ పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూ లు, అనంత పురం జిల్లాల నుంచి ఆడిటర్లు, ఆడిట్ అసిస్టెంట్లుపాల్గొన్నారు.

మునిసిపల్ నూతన భవన నిర్మాణ పనులు త్వరగా చేపట్టండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -తిరుపతి : నగరపాలక సంస్థ నూతన భవన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాత మెటర్నిటీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు నూతన మునిసిపల్ కార్యాలయం ను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. మేయర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారా యణతో కలసి ఎమ్మెల్యే అన్ని ఛాంబర్లను పరిశీలిం చారు. అధికారులు, ఉద్యోగుల తో మాట్లాడి అన్ని వసతులు ఉన్నాయా, ఇంకా ఏమై నా కొరత ఉందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత మునిసిపల్ ఆఫీస్ వద్దకు చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు ఆలస్యంగా జరుగుతుండటంతో కూల్చివేత పనులు వేగంగా చేయాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశిం చారు. నిర్మాణ పనులు కూడా త్వరగా ప్రారంభించి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలన్నారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, ఆంజనేయులు, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, దేవిక, తదితరులు ఉన్నారు.

అన్న క్యాంటీన్ కొనసాగిస్తాం: కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్వంత నిధులతో 99 వ రోజు నిర్విరామంగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్ అన్నా క్యాంటీన్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ వీరితోపాటు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కె సత్యనారాయణ పాల్గొన్నారు.

చేప పిల్లలను వదిలిన జడ్పిటిసి

విశాలాంధ్ర - వెంకటగిరి : ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నేడు డక్కిలి మండలంలోని దందవోలు గ్రామంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద లక్ష చిరు చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించిన డక్కిలి మండల జడ్పిటిసి కలిమిలి రాజేశ్వరి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో డక్కిలి మండల అధ్యక్షులు గోను రాజశేఖర్ ,మత్స్యకార శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తొట్టంబేడు మండలం కనపర్తికి చెందిన మురగయ్య నాయుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,00,116లు దిలీప్ కుటుంబ సభ్యుల పేరిట విరాళం అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దులునాయుడు, రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ రాధిక కిరణ్ నుంచి రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-ఏర్పేడు: ప్రవాస భారతీయురాలు రాధిక కిరణ్ నుంచి తనకు రక్షణ కల్పించాలని ఏర్పేడు మండలం జింకలమిట్ట గ్రామానికి చెందిన సుబ్బరామానాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం తన స్వగ్రామంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాధిక కిరణ్, జింకలమిట్ట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తమ పొలంలో ప్రవేశించి దౌర్జన్యం చేశారన్నారు. రాధిక కిరణ్ తాత వెంకట రామానాయుడు తమ కుటుంబ సభ్యులు ఐదు మందితో కలిసి 2018లో వికృతమాల రెవెన్యూ పరిధిలో వారి పేరిట ఉన్న సర్వేనెంబర్ 427-9లో 38 సెంట్లు... 428-4లో గల 1.05 ఎకరాలు...మొత్తం 1.48 ఎకరాల డీకేటీ భూమిని రూ.24 లక్షలకు తనకు విక్రయించారన్నారు. అప్పటి నుంచి ఆ భూమి తన ఆధీనంలో ఉందన్నారు. అయితే రాధిక కిరణ్ ఇటీవల వాళ్ళ అమ్మమ్మ పేరిట మళ్ళీ ఆన్ లైన్ లో చేసి తమను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ భూ సమస్య ప్రస్తుతం న్యాయస్థానంలో ఉందన్నారు. ఇదిలా ఉండగానే రాధిక కిరణ్ కుటుంబ సభ్యులు తనపై మూడు నెలల కిందట దాడి చేశారన్నారు. ఈ ఘటనపై ఏర్పేడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందన్నారు. అయినా మళ్లీ రాధిక కిరణ్ కుటుంబ సభ్యులు తనపై దాడికి యత్నించడంతో పాటు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

వట్రపాలెంకు మౌలిక వసతులు కల్పించండి: మోదుగుల పార్థసారథి



విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట లోని వట్ర పాలెం కు సరైన రోడ్లు లేక వర్షాకాలానికి అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలవలు లేనందువలన మురికి నీరు నిల్వ ఉన్నందున వలన దోమల బెడద, పందుల బెడద, పాముల బెడద, ఎక్కువగా ఉందని ఈ దోమ కాటు వలన విష జ్వరాలను కూడా ప్రబలుతున్నాయని వట్రపాలెంలో నివసించేవారు కి సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పించాలని సోమవారం సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మోదుగుల పార్థసారథి సులూరుపేట మున్సిపల్ కమిషనర్ నాగిశెట్టి నరేంద్రకు వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు తగ్గిన వెంటనే దోమల మందు పిచికారి చేయిస్తామని, అలాగే నీరు నిల్వ ఉండే ప్రాంతాలను మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మోదుగుల పార్థసారది ,పట్టణకార్యదర్శి ఆనందబాబు, పి.లక్ష్మీ, తొండ ఆశోక్ ,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ముద్దులూరు సిద్దమ్మ, వెంకట రాజుల 7వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల దాతృత్వంతో గూడూరు పట్టణం గమల్లపాలెంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేప్మా, మునిసిపాలిటీ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు మధ్యాహ్నం పూట భోజనం పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం. సుధాకర్ రాజు, ప్రసాద్, కుటుంబ సభ్యులు, యునైటెడ్ ఫోరమ్ గౌరవ అధ్యక్షులు ఇబ్రహీం, వసతి గృహ సిబ్బంది రాహుల్, కలీమ్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప గ్రామోత్సవం

విశాలాంధ్ర -కోట: కోట గ్రామంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు ఈసందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలో వాహనంపై ఉంచి దారిపొడవునా స్వాములు నృత్యములుతో అయ్యప్ప శరణాలు పలుకుతూ మంగళ వాయిద్యాలు మధ్య ఊరేగింపు చేశారు ఈకార్యక్రమంలో నెల్లూరు చిత్తూరు ప్రకాశం పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

జాతీయ సమగ్ర అవగాహన సదస్సు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సోమవారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ స్వాతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు హౌస్ లోను, కారునోన్లు, అందజేస్తారన్నారు .అలాగే డిపాజిట్ లపై అత్యధిక వడ్డీని అందజేసామన్నారు. ఆన్లైన్ ద్వారా బ్యాంకు అకౌంటు ఓపెన్ చేసుకుని సదుపాయాలు కూడా కల్పిస్తామన్నారు.కావున ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగిం చుకోవలసిందిగా కోరుతున్నామని తెలిపారు. ఈ సదస్సుకు మెప్మా సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు .అనే అంశంపై ప్రముఖ ఇంద్రజాలకులు మాధవరావు తన మ్యాజిక్ ద్వారా అవగాహన కల్పించారు. ఈజీ లోన్లకు గురికాకూడదని మీ డబ్బులను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో పొదుపు చేస్తే వచ్చే లాభాల గురించి అలాగే బంగారు పై తక్కువ వడ్డీతో రుణాలు పొందవచ్చు అనే అంశాలపై ఆయన తన మ్యాజిక్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

అవినీతి ఆర్ఐఓని తొలగించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - తిరుపతి: ప్రభుత్వ నిబంధనాలకి వ్యతిరేకంగా నడుపుతున్న గాయత్రి జూనియర్ కాలేజ్ ని, అలెన్ కోచింగ్ సెంటర్ పేరుతో రాజు జూనియర్ కాలేజ్, శ్రీధర్స్ అకాడమీ కాలేజ్ లను మూసి వేయాలి.అనుమతి లేని జూనియర్ కాలేజ్ లతో లాలూచి పడిన తిరుపతి ఆర్ఐఓ.కార్పొరేట్ కాలేజ్ ల్లో అధిక ఫీజ్‌ల దందాని అరికట్టాలి.స్థానిక తిరుపతి లోని ఆర్ఐఓ కార్యాలయం ముందు ఏఐఎస్ ఎఫ్ అద్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బండి చలపతి మాట్లాడుతూ తిరుపతిలో రోజు రోజు కి ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రయివేట్ జూని యర్ కాలేజ్ పెరిగిపోతున్నాయని, దీని చూస్తూ తమకేం పట్టనట్లు ఇంటర్ ప్రభుత్వ అధికారులు వ్యవహారిస్తున్నారని ప్రభుత్వ నిభందనలను పాటించకుండా, ఈయస్ఐ హాస్పటల్ కి ఎదురుగా వున్నా గాయత్రీ జూనియర్ కాలేజ్ కి ఎటువంటి అనుమతులు లేవని, భూపాల్ కాలేజ్ పేరుతో అక్రమంగా గాయత్రి జూనియర్ కాలేజ్ అని పెట్టుకొని ప్రభుత్వ నిభందన ప్రకారం భూపాల్ జూనియర్ కాలేజ్ కి బిల్డింగ్ ప్లేస్ వేరొక చోటని, గాయత్రీ కాలేజ్ పేరుతో నడుపుతున్న బిల్డింగ్ కి ఎటువంటి అనుమతి లేదని మరియు కోచింగ్ సెంటర్ పేరు తో తల్లి తదండ్రులని, విద్యార్థులని మోసం చేస్తూ లక్షల రూపాయిలు వసూలు చేస్తున్నారని, అసలు క్వాలిఫైడ్ అధ్యాపక బృందాం గాని, ల్యాబ్ లు గాని, ఫైర్ సేఫ్టీ గాని, లైబ్రరీ, గ్రౌండ్, కనీసం బాత్ రూమ్ వసతులు లేకుండా గాయత్రీ జూనియర్ కాలేజ్ ని నడుపుతున్నారని ఇదంతా చూస్తూ తిరుపతి ఆర్ఐఓ విద్యార్థుల జీవితాన్ని అంధకారంలో కి తోసే విధంగా కార్పొరేట్ కాలేజ్ లతో లాలుచి పడుతున్నారని.అలాగే శ్రీధర్స్ అకాడమీ, రాజు జూనియర్ కాలేజ్ లకి మరొక కాలేజ్ పేరు పెట్టుకొని అనుమతి ఒక చోట ఉంటే క్లాస్ లు మరొక చోట బిల్డింగ్ లో అక్రమంగా నడుపుతున్నారని వీటిపై తగు ఏవిడెన్స్ తో, అదేవిధంగా కార్పొరేట్ కాలేజ్ ల నుంచి ఆర్ఐఓ కార్యాలయానికి చాపకింద నీరుల ముదు పులు అందుకున్నారని ఈ నెల 29 న అర్జెడి గారిని కలిసి వినతిపత్రం ఇస్తామని తెలియచ సారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఉదయ్,ఆఫీస్ బేరర్స్ ప్రవీణ్, సుందర్, వినయ్, నాయకులు, బాలాజీ, చంద్ర, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పులివర్తినాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం: యర్రావారిపాళెం మండలంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తినాని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం తొమ్మిది గంటలకు తిరుపతి లోని రఘునాథ్ రిసార్ట్స్ దగ్గర పార్టీ ఆఫీసులో తమ అభిమాన నాయకుడు పులివర్తినాని గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం పన్నెండు గంటలకు యర్రావారిపాళెం మండలం బోడేవాండ్లపల్లె శివాలయం దగ్గర పూజాకార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి సంబ రాలు చేసుకున్నారు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు రామానాయకుడు నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు జిల్లా కార్యదర్శి అన్నాసముద్రం మదు కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఇంటింటి సర్వే వేగిర పరచాలి

విశాలాంధ్ర- సత్యవేడు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై చేపట్టిన ఇంటింటి సర్వే ప్రక్రియను వేగర పరచాలని సత్యవేడు ఎంపీడీవో విజయ కుమారి కోరారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడు తూ ప్రజల జీవన ప్రమాణాలను గుర్తించి మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో ఇంటింటి సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఇందులో భాగంగానే మండలంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నవంబర్ 14 నుంచి ఇంటింటి సర్వే ఆయా గ్రామ వాలంటీర్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అయితే పలు సచివాలయ పరిధిలో సర్వేపై నిర్లక్ష్యం వహిస్తున్న కొందరు గ్రామవాలంటీర్లపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. సర్వేలో భాగంగానే వయసు పది నుంచి 19 సంవత్సరాలు లోపు కౌమార్య కిషోర్ బాలికల్లో రతహీనత,18 నుంచి 49 సంవత్సరాలలోపు గర్భిణీల్లో రక్తహీనత,వయసు ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లల్లో శారీరిక బలహీనత,తక్కువ బరువు ఉన్న పిల్లలు గుర్తింపు,ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్లు వసతి,ఇతర సదుపాయాలు తదితర అనేక అంశాలపై ఇంటింటి సర్వే జరుగుతున్నట్టు ఆమె వివరించారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఇంటింటి సర్వే ఇప్పటివరకు 69 శాతం పూర్తయినట్టు ఆమె పేర్కొన్నా రు.సంబంధిత గ్రామ సచివాలయ పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎం,ఆశావర్కర్లు, తదితరులు సర్వేను పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు.అయితే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై కొనసాగుతున్న సర్వే ప్రక్రియను వేగిరిపరిచి త్వరగా పూర్తి చేయాలని,ఇందుకు సచివాలయ సిబ్బంది సర్వేపై దృష్టి సారించాలని ఆమె కోరారు.

వాయులింగేశ్వరుని సేవలో రాజంపేట ఎమ్మెల్యే

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి:శ్రీకా ళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని సోమవారం రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి కు టుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

సముద్రతీర గ్రామ ప్రజాలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- చిల్లకూరు: పోలీస్ స్టేషన్ ఎస్ఐ తన సిబ్బందితో చిల్లకూరు మండలంలోని సముద్ర తీర గ్రామాలు మరియు లోతట్టు ప్రాంతాలైన తమ్మిన పట్నం, గుమ్మలదిబ్బ,లింగవరం, మామిడి, ఏరూరు,వరగలి, పల్లివానిదిబ్బ మొదలైన గ్రామాలను పర్యటించి గ్రామాల్లోని ప్రజలకు వాతావరణ శాఖ చెప్పిన రాబోవు తుఫాన్ గురించి తెలియపరిచి వారందరూ ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండవలసిందిగా తెలుపుతూ మరియు సముద్రంలో చేపల వేటకు ఎవరైనా వెళ్లి ఉంటే వెంటనే పిలిపించుకొవలసిందిగా తెలియపరిచి ప్రజలతో అహగాహన కార్యక్రమం జరిపినారు.

లింగ సమానత్వంతోనే దేశ సమగ్రాభివృద్ధి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: సమాజంలో లింగ సమానత్వంతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవు తుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ ఈ. కోనప్రభ పేర్కొన్నారు. వర్శిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వ ర్యంలో విశ్వవిద్యాలయం విద్యార్థులకు సోమవారం లింగ వివక్షతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ లింగ వివక్షతపై అవగాహన పెంపొందించుకొని లింగ సమానత్వ సాధన దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. సుచరిత, డాక్టర్ ఎం. ఇంద్రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం రామాపురం రెవిన్యూలో దళితుల పంట పొలాలకు వెళ్లే దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. రామాపురం వద్ద ఆక్రమణకు గురైన దారిని ఆయన సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా గురవయ్య మాట్లాడుతూ రామాపురంలో 105 దళిత కుటుంబాలకు 1991లో అదే రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 392-4లో 120 ఎకరాలు ప్రభు త్వం ఇచ్చిందన్నారు. అప్పటి నుంచి వారు ఉద్దులు పంట వేస్తున్నారన్నారు. దళితుల పొలాల్లోకి వెళ్లే 25 అడుగుల దారిని ప్రక్కనే పొలం ఉన్న ఇద్దరు రైతులు అక్రమంగా ఆక్రమించి కంచె వేశారన్నారు. దీంతో దళితులు వారి పొలాల్లోకి వెళ్లే దారి మూసుకు పోయిందన్నారు. అధికారులు స్పందించి దళితుల పొలాల్లోకి వెళ్లే దారిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శులు శివకుమార్, శ్రీను, ప్రజానాట్యమండలి కార్యదర్శి గురవయ్య, శాఖ కార్యదర్శి రాజయ్య, దళితులు పాల్గొన్నారు.

పాపం గూడూరు పోస్టల్ ఉద్యోగులు

- **దుర్గంధం, అపరిశుభ్రత నడుమ నివాసాలు**
- **సమస్యను పరిష్కరించాలని ఉద్యోగుల వేడుకోలు**

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణ పరిధిలోని పోస్టల్ కాలనీలో ఉద్యోగులు అపరిశుభ్రత, దుర్గంధం నడుమ జీవనం సాగిస్తున్నారు. లోపించిన పారిశుధ్యంతో నానా అవస్థలు పడుతు న్నారు. పగలంతా విధులు నిర్వహించి రాత్రి సమయానికి ఇల్లు చేరు కుంటే నరకం చూస్తున్నారు.గతనాలుగు నెలలుగా సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని కోరినా పట్టించుకునే నాథులు కరువయ్యాడని వాపోతున్నారు. గూడూరు పోస్టల్ కాల నీలో సుమారు 12 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పోస్టల్ శాఖలో వివిధ రకాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో ఇక్కడ డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేందుకు అవకాశం ఉండేది. ఇటీవల కాలంలోకాలువ పూడిపోవడంతో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో డ్రైనేజీ నీరు కాలనీలో వర్షపునీటితో మమేకమై నిలిచిపోయింది. దీంతో ఆ ప్రాంగణం అపరి శుభ్రంగా మారింది. విష సర్పాలు, క్రిమి కీటకాలు పెరిగిపోయా యి.నడిచేందుకుకూడా వీలులేని పరిస్థితిఉంది.అతికష్టంతో విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు విధులకు వెళుతున్నారు. ప్రహరీ గోడ చుట్టూ నీరు చేరడంతో మరింత ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. ఇక్కడ నివాసం ఉండేందుకు కూడా ఉద్యోగులు భయపడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని నాలుగు నెలలుగా మున్సి పల్ అధికా రులను,సిబ్బందినికోరుతున్నా పట్టించుకునే నాధుడు లేదని పోస్టల్ ఉద్యోగులువాపోతు న్నారు. ఇకనైనాసమస్యనుపరిష్కరించాలనికోరుకుంటున్నారు. ఆ దిశగా మున్సిపల్ అధికారులు స్పందించాల్సిఉంది.